ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణంలోని సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడి బంగారు నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడి బంగారునాయుడు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం జరగాలి అంటే ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లనేనని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమాల్ శెట్టి నానాజీ, జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ చీమల అచ్చిబాబు, జిల్లా బీసీ సెక్రటరీ రాపేటి గోవర్ధన్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతా భావాలను అలవర్చుకోవాలి

ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: అగ్రహారం ప్రజా గ్రంథాలయం ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ వారి అధ్వర్యంలో విద్యార్థులచే సద్భావనా దివాస్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ అధ్వర్యంలో జరిగింది స్వర్గియ మాజీ ప్రధాన మంత్రి వర్యులు. రాజీవ్ గాంధీ 79 వ.జయంతి సందర్భంగా. జరిగింది. సద్భావనా దివాస్ కార్యక్రమాలు ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి. రమణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశంలో మత సామరస్యం, శాంతి మరియు జాతీయ సమగ్రతను ప్రచారం చేయడానికి ప్రయత్నించారు మరియు ప్రపంచానికి మంచి రాయబారిగా ప్రసిద్ధి చెందారు.మన ఇండియా బోర్డర్ లో.కుల మతాలూ బేధం లేకుండా అందరూ భారతీయుల సిద్ధాతం అని మన భారతదేశం లో ఎవరైనా హింసను విడి అహింస మార్గాలు ఎంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశయ సంస్థ సభ్యులు గ్రంథాలయం పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాగుణాన్ని చాటుకున్న జైభీమ్ యూత్ సభ్యులు

అనారోగ్య బాధితుడికి రూ. 9వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వల్లంపూడి గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ సభ్యులు అభాగ్యులను ఆదుకుంటూ, తమ సేవా గుణాన్ని చాటుకుంటున్నారు.మండలం లోని వల్లంపూడి గ్రామానికి చెందిన కదారి దాసు అనే వ్యక్తి గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న జై భీమ్ యూత్ సభ్యులు దాసుని పరామర్శించి తన ఆరోగ్యం పరిస్థితిని తెలుసుకొని మందుల ఖర్చు నిమిత్తం రూ.9 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. గతంలో కూడా జై భీమ్ యూత్ సభ్యులు చాలామందికి ఆర్థిక సహాయాన్ని అందించి వారి యొక్క సేవా గుణాన్ని విస్తరింపజేశారు.జై భీమ్ యూత్ సభ్యులు అందించిన ఆర్థిక సహాయానికి గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఒకరికి సహాయపడడంలో కలిగిన అనుభూతి మరిదేనిలో కలగదని ముందు ముందు మా జై భీమ్ యూత్ సభ్యులం మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాడింగి గ్రంథాలయంలో కంప్యూటర్‌లో శిక్షణ

విశాలాంధ్ర-తెర్లాం : చదవడం నాకిష్టం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఆదివారం పిల్లలకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగును అందులో భాగంగా బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాలధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఈ రోజు పిల్లలతో కథలు చదివించడం,చెప్పించడం అదేవిధంగా పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో 32మంది పిల్లలు పాల్గొని వినియోగించుకున్నారు అదే విధంగా బాడం గ్రంథాలయాలధికారి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ బాడంగి గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి అన్ని రకాల పుస్తకాలుతో పాటు వార,మాస పత్రికలు అందుబాటులో ఉంచడం జరిగింది అందరూ వినియోగించుకోవాలి అని కోరారు.

ప్రభుత్వ భూమి కబ్జాపై సమగ్ర దర్యాప్తు నిర్వహించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: మండల పరిధిలోగల మెట్టవలస గ్రామ హైవే రోడ్డుకు ఆనుకుని ఉన్న కొంత ప్రభుత్వ భూమిని ఒక రెవెన్యూ అధికారి అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమణలు చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని తక్షణమే రెవెన్యూ యంత్రాంగం స్పందించి ఏదైతే ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని సమగ్ర దర్యాప్తు నిర్వహించి. ఏదైతే కబ్జాకు గురైందో ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ రెవెన్యూ అధికారులు డిమాండ్ చేశారు. ఆదివారం మెట్టవలస గ్రామ హైవేపక్కన ఉన్న ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వలన లక్షలాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని. ఇప్పటికే బొబ్బిలి నియోజక వర్గ పరిధిలో పలు ప్రభుత్వ చెరువులు ప్రభుత్వ స్థలాలు కబ్జాలు కోరల్లో పడి పూర్తిగా కనుమరుగయ్యాయని. ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు బరితెగించి కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండలతో తప్పుడు రికార్డులు సృష్టించి ప్రభుత్వ భూములను జరాయితీ భూములుగా తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం కళ్ళు తెరిచి. ఏదైతే ప్రభుత్వ చెరువులు ప్రభుత్వ భూములు ఉన్నాయో తక్షణమే గుర్తించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే మెట్టవలస వద్ద ఆక్రమణకు గురైన స్థలంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి ఆక్రమణదారులపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని. లేనిపక్షంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పాల్గొన్నారు.

సీతం ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియన్స్ మధ్య అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతం ఇంజనీరింగ్ కళాశాలలో భారతీయ పరిశ్రమల సమాఖ్య(సి ఐ ఐ) లో అంతర్భాగంగా ఏర్పాటైన యంగ్ ఇండియన్స్ సంస్థ తో పరస్పర అవగాహన ఒప్పందం సీతం కళాశాల కుదుర్చుకుంది. యంగ్ ఇండియన్ సంస్థకి చెందిన చైర్మన్ సుమిత్ కుమార్, వరుణ్ జామి, నూతన ఆవిష్కరణల చైర్మన్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వరుణ్ జామి మాట్లాడుతూ యంగ్ ఇండియన్స్ అనేది ఒక సామాజిక వ్యవస్థాపక వేదిక అని దేశంలోని యువత సామాజిక, సాంస్కృతిక లేదా పర్యావరణ సమస్యలకు అభివృద్ధి, నిధులు మరియు అమలు పరిష్కారాలపై దృష్టి సారించే ఒక సంస్థగా మారడానికి సమావేశమవుతుంది అని తెలిపారు. విద్య, ప్రేరణ, నాయకత్వం, యువత యొక్క సమగ్ర అభివృద్ధి మరియు మార్పు తయారీదారులుగా వారికి అవకాశాలను సృష్టించడం వంటి అంశాలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పిన సంస్థగా, గుర్తింపు పొందినది, అలాగే సీతం సంస్థ విద్యార్థులు భారతదేశ వృద్ధికి గణనీయమైన సహకారం అందించగలరని మేము భావిస్తున్నాము అని యంగ్ ఇండియన్ సంస్థ యొక్క ప్రతినిధులు తెలిపారు. యంగ్ ఇండియన్స్ యొక్క లక్ష్యాలులో విద్యార్థులను నిమగ్నం చేయడానికి వ్యక్తిగత నాయకత్వం, సామాజిక నాయకత్వం, దేశాభివృద్ధి వంటి ఔత్సాహిక కార్యశాలల ను నిర్వహిస్తారు. విద్యార్థులు వాటిలో ఉద్యమ ప్రగతి, సవాళ్లు మరియు అవకాశాలపై పరిజ్ఞానం పొందుతారని, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాలు చేయగల సామర్థ్యం లభిస్తాయని సుమిత్ కుమార్ అభిప్రాయపడ్డారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సీతం లో ప్రధానంగా ఎమ్.బి.ఎ, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రయోజనం కోసం పరిశ్రమతో మెరుగైన అనుబంధాన్ని కలిగి ఉండటానికి విజయనగరం ప్రాంతంలోని యంగ్ ఇండియన్స్ సంస్థ నుండి ఈ రకమైన వినూత్న చర్యలో కళాశాల మొదటిది అని అభిప్రాయడ్డారు.ఈ కార్యక్రమములో సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ మూర్తి , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సి.హెచ్ వెంకట లక్ష్మీ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపి ఎన్‌జిఓ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

- ఎన్‌జిఓ ల వాహనం ను ప్రారంభించిన కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, ఉపాధ్యాయ సంఘ నాయకులు రాజు

విశాలాంధ్ర -బొబ్బిలి : ఈనెల 21,22 వ తేదీలలో విజయవాడలో నిర్వహించనున్న 21వ రాష్ట్ర మహా సభలు విజయవంతం కావాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు ఆకాంక్షించారు. ఆదివారం ఆయన రాష్ట్ర మహాసభలకు బొబ్బిలి యూనిట్ నుండి హాజరుకానున్న ఉద్యోగుల వాహనాన్ని స్థానిక ఎన్‌జిఓ హెరామ్ దగ్గర జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక, పింఛను దారుల సమస్యలను మహాసభల్లో చర్చించి వాటిని ప్రభుత్వం ఆమోదించేలా కృషి చేయాలని, సీపీఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేసేలామహాసభలో తీర్మానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మహాసభలకు హాజరు కానున్న ఎన్ జి ఓ లకు పండ్లు,బిస్కెట్ పేకెట్స్, స్వీట్స్ మొదలైనవి అందించారు. బొబ్బిలి తాలూకా యూనిట్ నుండి వివిధ శాఖలకు చెందిన 80 మంది ఉద్యోగులు మహాసభలకు హారగుతున్నట్లు బొబ్బిలి యూనిట్ ప్రధాన కార్యదర్శి బి రామా రావు, ఉపాధ్యక్షులు జి రామారావు లు తెలిపారు చుక్క శ్రీను, శంకర రావు, గౌరీ శంకర రావు, కర్ణ, సత్య రాజు ఉద్యోగులు పాల్గొన్నారు.

గూడెం సొసైటీ గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-గుర్ల: గూడెం సొసైటీ గోడౌన్ నిర్మాణానికి ఆదివారం ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, సొసైటీ చైర్మన్ రెడ్డి మురళి, డీఎల్ డిఎ చైర్మెన్ బంగారు నాయుడు శంకుస్థాపన చేశారు రూ. 35లక్షలు రూపాయిలు మంజూరు కావడంతో సొసైటీ అభివృద్ధి ఈ మధ్య కాలంలో పిఏ సిఎస్ పక్కభవనం సుమారు 60 లక్షలురూపాయల తో ఎర్పాటు అయ్యింది.అనతి కాలంలోనే పక్కా గోడౌన్ మంజూరుకావడంతో దిన దినాభివృద్ధి చెందు తుందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ రాష్ట్రం లో ప్రాథమిక సహకార పరపతి సంఘాలు బలోపేతానికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు.అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఛైర్మెన్ చిన్న శ్రీను చొరవతో గూడెం సొసైటీ అభివృద్ధికి కృషి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు, సొసైటీ డైరెకటర్లు సూరి నాయుడు, సూర్యావు, నాని, గుజ్జంగి వలస గ్రామ పెద్దలు రెడ్డి అప్పల నరసయ్య,వెంపడాపు సూర్యనారాయణ, అట్టాడ అప్పలరాజు, తదితరులు పాల్గోన్నారు.

చిన్నారి ఆరోగ్యానికి అండగా నిలిచిన ఉప సభాపతి

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అనారోగ్యంతో బాధ పడుతున్న ఓ చిన్నారి ఆరోగ్యానికి అండగా నిలిచి, ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వైద్యానికి సరిపడా ఆర్థిక సాయం వచ్చేలా చేశారు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి. వివరాలిలా ఉన్నాయి. విజయనగరం మండలం కొండకరకాం గ్రామానికి చెందిన తుంపిల్లి గణేష్‌కు ఆరు నెలల కుమారుడు గుణవర్ధన్ ఉన్నాడు. చిన్నారికి మూడు నెలల వయస్సులో బ్రెయిన్ సంబంధిత వ్యాధి వల్ల సర్జరీ చేయాల్సి వచ్చింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించాలి. ఆరోగ్యశ్రీ పథకం వర్తించకపోవడం, ఆ కుటుంబానికి వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో విజయనగరం శాసనసభ్యులు, శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామిని కలిసి తమ పరిస్థితి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన సీఎం సహాయ నిధికి ప్రతిపాదించారు. అక్కడ నుంచి ఆమోదం లభించడమే కాక, రూ.1.20 లక్షలు మంజూరు చేశారు. దీంతో సదరు చెక్కును ఆదివారం తన నివాసం వద్ద చిన్నారి కుటుంబ సభ్యులకు కోలగట్ల అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ఆయనకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

NOTICE
IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT BOBBILI
E. A. 34 / 2022 in E.P. / 2022 in O. S. 4 / 2012

Between:
Chinta Krishna and 5 others ...Petitioners/D.Hrs.
And:
Chinta Gopalam (Died) and 13 others ..Respondents
To:
J. Dr.2. Chinta Ramamurty s/o Kurminaidu, aged 52 years, cultivation, resident of Ramabhadrapuram village and Mandal, Vizianagaram District.
J.Dr.3. Chinta Appalaswamy s/o Kurminaidu, Hindu, aged 47 years, Cultivation, rest do.
J.Dr.4. Chinta Kurminaidu s/o Satyam aged 72 years, Rests do.
J.Dr.6. Vasanthala Sanyasi Rao s/o Chinnam Naidu, Hindu, Aged 67 years, rest do.
J.Dr.7. Majji Appayyamma w/o Sitaram, aged 32 years, S.Chinatalavalasa village in Ramabhadrapuram Mandal, Vizianagaram District.
J.Dr.8. Karri Savitramma w/o late Laxmu, aged 67 years, Rest do.
J.Dr.9. Patnana Sattemma w/o late Laxmu, aged 67 years, Rest do.
J.Dr.10. Thalachutla Tirupathamma w/o Simhachalam, aged 30 years, Rest do.
J.Dr.11. Karrothu Ravanamma w/o Venkata Ramana, aged 37 years, Rest do.
J.Dr.13. Chinta Ramana s/o late Gopalam, Hindu, aged 46 years, cultivation, Appalarajupeta village in Bobbili Mandal in Vizianagaram District.

Take Notice that the application filed by the above Petitioners for adding you as J. Dr. 13, being the Legal Representative of deceased 1st J. Dr./Defendant, is stood posted for hearing at 10-30 A.M. on 30-8-2023 before the above said Court. Since you have been avoiding the notice, the Honorable Court was pleased to order by substituted service through paper publication. As such you are directed to attend before the court on that day either in person or by a duly instructed pleader and if you fail to appear, you will be set ex parte and further steps will be taken by the Honorable Court.

/ By Order of the Honourable Court /
Bobbili,
Dated 19-8-2023.
M. Simhachalam
Advocate of the Petitioner

NOTICE
IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT BOBBILI
I. A. 292 / 2022 in O. S. 59 / 2018

Between:
Bankuru Dalinaidu ....Petitioner/Plaintiff
And:
Bankuru Ramana Murty and 10 others .....Respondents/Defendants
To
R10. Sri. Balijireddi Seetharam, s/o Rama Naidu, Hindu, aged 36 years, cultivation, Laxmipuram village, Badangi Mandal, Vizianagaram District. Mobile no. 98664 55686.
R11. Sri. Balijireddi Ramu Naidu, s/o late Atcham Naidu, Hindu, aged 66 years, cultivation, Laxmi puram village, Badangi Mandal in Vizianagaram District.

Take Notice that the application filed by the above Petitioner for adding you and respondents 8 and 9 as Defendants 10 and 11, being the Legal Representative of deceased 5th Defendant, is stood posted for hearing at 10-30 A.M. on 30-8-2023 before the above said Court. Since you have been avoiding the notice, the Honorable Court was pleased to order substituted service through paper publication. As such you are directed to attend before the court on that day either in person or by a duly instructed pleader and if you fail to appear, you will be set ex parte and further steps will be taken by the Honorable Court.

/ By Order of the Honourable Court /
Bobbili,
Dated 19-8-2023.
M. Simhachalam
Advocate of the Petitioner

బిఎస్ఎఫ్ జవాన్ కుటుంబాన్ని టీడీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం:మండలంలోని చినబోగిలి గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ నగర.ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన సందర్భంగా అతని తల్లితండ్రులను, కుటుంబ సభ్యులను పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బోనెల.విజయచంద్ర శనివారం పరామర్శ చేసి కుటుంబాన్ని ఓదార్చారు.అతనితోపాటు టీడీపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, కొల్లి.తిరుపతిరావు, నబ్బాన. జగన్నాధం, మర్రాపు.శంకర రావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కూడా నగర ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు గర్భాపు ఉదయ భానుకూడా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిఓదార్చారు. టీడీపి నియోజక వర్గ నేతలు ఇలా వేర్వేరుగా వచ్చి పరామర్శలు చేస్తుండటం పట్ల కార్యకర్తలు,నాయకులు గుస గుసలు ఆడుకోవడం గమనార్హం.

ఎన్ఆర్‌సి, ఎస్ఎన్‌సియులను డిఐఒ సందర్శన



విశాలాంధ్ర-బెలగాం: జిల్లా ఆసుపత్రిలో పోషకాహార పునరావాస కేంద్రం (ఎన్.అర్.సి) నవజాత శిశువుల అత్యవసర విభాగాలను (ఎస్.ఎన్.సి.యు) జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు ఆదివారం సందర్శించారు. ముందుగా ఎన్.ఆర్.సిలో చిన్నారుల ఆరోగ్య పరిశీలన చేసి, వారికిస్తున్న చికిత్స, పోషకాహార మెనూ రికార్డులను పరిశీలించారు. పిల్లలు అడ్మిట్ అయినప్పుడు ఆరోగ్యస్థితి, ప్రస్తుతం ఏ మేరకు ఆరోగ్యం వృద్ధి చెందినదీ పరిశీలించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి, ఏఏ గ్రామం నుండి వచ్చారు, అదేవిధంగా వారికి అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసు కున్నారు. ప్రతి రోజూ పిల్లల బరువును నమోదు చేసి, వృద్ధి చెందేవరకు పోషకారం, చికిత్సను పూర్తి స్థాయిలో అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఎస్ఎన్ సియులో నవజాత శిశువుల ఆరోగ్య వివరాల రికార్డులను పరిశీలించారు. ఎక్కువగా ఏ అనారోగ్య కారణాలతో అడ్మిట్ అవుతున్నదీ, ప్రతి నెలా ఎంతమంది పిల్లలు అడ్మిట్ అవుతున్నారు వాటి గణాంకాలను రికార్డుల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లల్లో పోషకాహారం, ఎదుగుదల లోపం గుర్తిస్తే ఎన్.ఆర్.సిలోను, 42 రోజుల వయస్సు లోపు నవజాత శిశువుల్లో ప్రమాదకర సూచికలు గుర్తిస్తే వెంటనే ఎస్ఎన్ సియు లో అడ్మిట్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది దనలక్ష్మి, డి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉపాధ్యాయులందరినీ రెగ్యులర్ చేయాలి...



విశాలాంధ్ర-బెలగాం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల అందరినీ రెగ్యులర్ చేయాలని సి.ఆర్.టి యూనియన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం పార్వతీపురం సిటూ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్. మురళీమోహన్ రావు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్నటు వంటి సి.ఆర్.టిలను రెగ్యులర్ చేయాలని ఇది వరకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం అమలు పరచాలని కోరియున్నారు. ఇందులో భాగంగా ఈనెల 25వ తేదీన సి.ఆర్.టిలను అందరిని రెగ్యులర్ చేయాలనే నినాదంతో సి.ఆర్.టి. యునియన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా డిఈఓ కార్యాలయంనుండి కలక్టరేట్ వరకు నిరసన ర్యాలీ జరిపించుటకు తద్వారా కలెక్టరుకు యూనియన్ తరపున వినతిపత్రం ఇవ్వబడునని తెలిపారు. ఈ సమావేశంలో సి.ఆర్.టి నాయకులు కొమ్ము మురళీకృష్ణ, దప్పుకోట ప్రశాంత్ కుమార్, ఆరిక వెంకటరావు, నాగందొర పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి తీపి కబురుకై ఎదురుచూస్తున్న ఉద్యోగులు ...

ఏపీ ఎన్జీవో సమావేశానికి రెండు బస్సుల ద్వారా తరలి వెళ్ళిన నేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం: సోమ,మంగళ వారాల్లో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న 21వ రాష్ట్ర ఏపి ఎన్జీఓ సమావేశాల్లో పాల్గొనేందుకు రెండు బస్సులలో పార్వతీపురం మన్యం జిల్లా నుండి ఎన్జీఓ సంఘం నాయకులు, ఉద్యోగులు బయలు దేరి వెళ్ళారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ సమావేశాలకు ఎన్జీఓ సంఘాల నాయకులు, పెన్షనర్ సంఘాల నాయకులు, మెడికల్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, సచివాలయం ఉద్యోగులు తదితరులు గత రెండు నెలలుగా కసరత్తులు చేసి, నేడు వారంతా కలిసి వెళ్తున్నట్లు మన్యం జిల్లా ఏపి ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు జి వి ఆర్ ఎస్ కిషోర్ తెలిపారు. రాష్ట్ర ఏపి ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగనున్న సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి, మండలాల నుంచి, సచివాల యాల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు బయలు దేరారని చెప్పారు. ఈ సమావేశాల్లో సీఎం జగన్ తో పాటు మంత్రులు బొత్ససత్యనారాయణ, బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి,ఆదిమూలం సురేష్, రాష్ట్ర సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. వారితోపాటు రాష్ట్ర ఉద్యోగుల సలహాదారు ఎస్.చంద్ర శేఖరరెడ్డి, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, యూత్ లీడర్ దేవినేని అవినాష్ హాజరు కానున్నారని తెలిపారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె ఎస్ జవహర్ రెడ్డి, డాక్టర్ పోల భాస్కరులు పాల్గొని సావనీర్ విడుదల చేస్తారని తెలిపారు. రాష్ట్ర ఏపి ఎన్జీఓ సంఘం కార్యదర్శి కె వి శివారెడ్డి సంఘం వార్షిక నివేదిక తెలియజేస్తారని చెప్పారు. ఎన్జీఓ సంఘాల నాయకులు,ఉద్యోగులు పెద్దఎత్తున ఉత్సాహంగా తరలివస్తున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో ఉద్యోగులకు ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్ రెడ్డి తీపి కబురును ప్రకటిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

దోమల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

దోమలవల్ల వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-సాలూరు టౌన్: దోమల వల్ల వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అని వాటిని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని శానిటరీ ఇన్స్పెక్టర్ కె.వి పకీర్ రాజు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎం ఈశ్వరరావు తెలిపారు. ఆదివారం ఉదయం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ కెవి పకీర్ రాజు మరియు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎం.ఈశ్వరరావు ఆధ్వర్యంలో శానిటరీ సెక్రెటరీ మరియు శానిటరీ సూపర్వైజర్లు మున్సిపల్ పురపాలక సంఘ కార్యాలయం నుండి పబ్లిక్ హెల్త్ వర్కర్స్ తో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమాలకు ఒక రోజు వస్తుందిని మీకు తెలుసా..? సర్ రొనాల్డ్ రాస్ దోమల ద్వారా వ్యాపించు వ్యాధుల నియంత్రణ కల్పించుటకు ప్రతి ఏటా ఈ రోజున "ప్రపంచ దోమల దినోత్సవంగా" నిర్వహిం చబడుతుందని తెలియజేశారు.అలాగే ఆడ ఎనాఫిలిస్ దోమ మలేరియా వ్యాప్తికి కారణమవుతుందని 1897 ఆగస్టు 20వ తేదీన కనుగొన్నారు అని అన్నారు.ఈ వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడి దోమల లార్వా నీటిలో అభివృద్ధి చెందుతుంది. కనుక ఈ కాలంలో ఎక్కువగా దోమల వల్ల వ్యాధులు వచ్చే అవ కాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎక్కువగా ఖాళీ టైర్లు,కొబ్బరి బొండాల్లో,ప్లాస్టిక్ బాటిల్స్,ఫ్రిజ్జుల్లో కూలర్ బ్యాక్ సైడ్, నీటి కుండీల్లో నీటి నిల్వలు ఏర్పడి అందులో లార్వ అభివృద్ధి చెందుతుంది కావున తమ చుట్టూ పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ఖాళీ ప్రదేశంలో నిల్వఉండకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని సూచించారు. కాబట్టి ఆ నీటిని తొలగించి తగు జాగ్రత్తలు పాటించాలని పారిశుధ్య కార్మికులతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవ గాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమానికి మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ రమేష్, ఆర్ ఐ అహ్మద్, మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కే ప్రకాష్

విశాలాంధ్ర-పాచిపెంట: ప్రకృతి వ్యవసాయంలో రైతులు అంతర్ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కే ప్రకాష్ అన్నారు.ఆదివారం అమ్మ వలస గ్రామంలో పొలంబడి మరియు ప్రకృతి వ్యవ సాయ కార్యక్రమాలను పరిశీలించారు ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలకు అధిక ప్రాధా న్యత ఇస్తూ కంచెపంటలు ద్వారా రైతులకు అదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రోత్సహించాలని ప్రకృతి వ్యవసాయ క్యాడర్ను ఆదేశించారు అంతేకాకుండా వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకొని ప్రకృతి వ్యవ సాయాన్ని రైతు ముంగిటకు తీసుకెళ్లాలని సూచించారు. పాంచాలి లో ప్రయోగాత్మక ఏటీఎం మోడల్ కూరగాయల క్షేత్రం: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతులకు 365 రోజులు పాటు ఆదాయం వచ్చే విధంగా జీవ వైవిధ్యాన్ని పెంపొందింపజేసే కూరగాయల ఏటీఎం నమూనా క్షేత్రాన్ని ఏర్పాటు జరిగిందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. ప్రయోగాత్మకంగా పాచిపెంట మండలంలో రైతుల కోసం ఈ క్షేత్రం ఏర్పాటు చేయబడిందని వ్యవసాయ అధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో మెంటార్ యశోదమ్మ సి ఆర్ పి తిరుపతి నాయుడు బాలకృష్ణ ఐసిఆర్పి రమణ పాల్గొన్నారు.

25న గిరిజన విశ్వవిద్యాలయానికి భూమిపూజ

విశాలాంధ్ర-పార్వతీపురం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 25న సాలూరు నియోజకవర్గంలోని మెంటాడ మండలంలో 520ఎకరాలలో 800 కోట్ల రూపాయల వ్యయముతో కేంద్రగిరిజన విశ్వవిద్యాలయంకు భూమిపూజ శంఖు స్థాపనకార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తెలిపారు. మెంటాడ మండలంలో కుంటినవలసదగ్గర జరగబోవు సభా ఏర్పాట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖామంత్రి పీడిక రాజన్నదొర, శాసనసభ్యులు శంభంగి చిన అప్పలనాయుడు, బొత్స అప్పల నరసయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టరు, జిల్లా ఎస్పీ లతో కలిసి తాను వెళ్ళినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గిరిజన విశ్వ విద్యాలయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి చేతుల మీదుగా నిర్వహించే కార్యక్రమానికి రెండు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనాలు తరలి రావాలని కోరారు.

ప్రవీణ్ ప్రకాశ్ అహంకార పూరిత వైఖరిని మార్చుకోవాలి



విశాలాంధ్ర-బెలగాం: విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ అహంకారపూరిత వైఖరిని మార్చుకోవాలని యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది. కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ రావు మాట్లాడుతూ నేను ఐఏఎస్ ను మిమ్మల్ని ఏమైనా చేయగలనని ఉపాధ్యాయు లను ఉద్దేశించి ప్రకాశ్ అన్నారంటే ఆయనకు ముఖ్యమంత్రి జగన్ కాపు కాస్తున్నట్లు ఉపాధ్యాయ లోకమంతా అనుకుంటుందని అన్నారు. ఒకవేళ కాపు కాయక పోతే ప్రవీణ్ ప్రకాష్ ను వెంటనే విద్యాశాఖ కార్యదర్శి నుండి తప్పించాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ లక్షా ఎనభై వేల మంది ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు కావాలో, ప్రవీణ్ ప్రకాశ్ కావాలో తేల్చుకోవాలని అన్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె.రమేష్ మాట్లాడుతూ ఈ నెల 23న అమరావతిలో జరిగే 12గంటల ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా సహధ్యక్షులు కె. విజయ్‌కుమార్, జిల్లా కోశాధికారి మురళి, రాష్ట్ర కౌన్సిలర్లు డి. ప్రకాశ్, పి. మదు, పాల్గొన్నారు.

ఆశాజ్యోతి ఆశ్రమంలో న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల ఆశాజ్యోతి చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో జిల్లా న్యాయమూర్తి ఎస్. దామోదరరావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్, ఆశాజ్యోతి ఆశ్రమం సంయుక్తంగా న్యాయ అవగాహన సదస్సును శనివారం రాత్రి నిర్వహించారు. సదస్సులో జిల్లా జడ్జి దామోదరరావు బాలల చట్టపరమైన హక్కులు గూర్చి వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి జి. యజ్ఞ నారాయణ బాలకార్మిక వ్యవస్థకు సంబంధించిన చట్టాలపై వివరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్ ప్రజలకు సంబంధించిన అనేక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. వెంకటరావు, రెడ్ క్రాస్ చైర్మన్ మంచుపిల్లి శ్రీరాములు, ఆశా జ్యోతి ఆశ్రమం ముఖ్య సలహాదారులు బడే. నాగభూషణరావు, చెరుకూరు జగదీశ్వరరావు, పెంటపాటి సాయికిరణ్ తదితర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు కాదు.. చంద్ర బాబా....

- ప్రజల్ని మోసగించడమే ఆయన నైజం
- టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు
- ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కొత్తగా చంద్రబాబా అవతారం ఎత్తి మంత్రించిన తాయత్తులు ఇస్తారంటని, ఆయన తాయత్తులకు అంత బలమే ఉంటే గత ఎన్నికల్లోనే గెలిచి ముఖ్యమంత్రి అయ్యేవాడని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి విమర్శించారు. వైఎస్సార్సీపీకి ప్రజాదరణ మరింతగా పెరిగిందని, జగన్ నాయకత్వం కావాలని అంతా కోరుకుంటున్నారని, పంచాయతీ ఉప ఎన్నికలు ద్వారా తమ అభిప్రాయం వెల్లడి చేశారని తెలిపారు. ఆదివారం నగరంలోని తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ ఉప ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ బలపర్చిన అభ్యర్థులు సంపూర్ణ ఆధిక్యం సాధించారని చెప్పారు. జిల్లాతో పాటు, విజయనగరం నియోజకవర్గంలోనూ పూర్తి స్థాయిలో విజయం సాధించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పాలన, స్థానిక నాయకులు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు ఆదరించారని చెప్పారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలిగినా, ఎటువంటి అవసరం వచ్చినా వైఎస్సార్ సీపీ నాయకులు అండగా ఉన్నారన్న ధైర్యం కలిగించగలిగామన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని నాలుగేళ్ల నాలుగు నెలల కాలంలో ప్రజల ఆదరణ పెరగడం చూసి ప్రతిపక్షాలకు దిక్కుతోచడం లేదన్నారు. రానున్న కాలంలో టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదని స్పష్టం చేశారు. ఈ దఫానే ఆ పార్టీకి చివరి ఎన్నికలన్నారు.

పొత్తుల్లో ముఖ్యమంత్రి ఎవరు?

ప్రజలను మోసగించడమే చంద్రబాబు నైజమని, ఒంటరిగా ఎన్నికలకు వెళ్లే సత్తా లేకనే అన్ని పార్టీలకూ ప్రాధేయ పడుతున్నాడని కోలగట్ల విమర్శించారు. ఒకప్పుడు ప్రధాని మోదీనే తిట్టి, మరలా ఇప్పుడు అదే బీజేపీతో కలిసి వెళ్లాలని ఆరాటపడుతున్నారని అన్నారు. ఒకవైపు తానే ముఖ్యమంత్రిని అని పవన్.. మరోవైపు తమదే అధికారమని చంద్రబాబు, లోకేష్ లు అంటున్నారు.. అసలు వీరు కలిసి పోటీ చేస్తారో లేదో ప్రజలకైనా చెబుతారా అని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రకు జనాదరణ లేకపోవడంతో చంద్రబాబు ఫ్రస్టేషన్లోకి వెళ్లిపోయారని, అందుకే ఈ వయసులోనూ ఊర్లు పట్టుకొని అబద్ధాలు ప్రచారం చేసుకుని తిరుగుతున్నాడని విమర్శించారు. జగన్ పాలనపై విమర్శిస్తున్న చంద్రబాబు 2014- 2019 మధ్యకాలంలో అధికారంలో ఉండి ఏం చేశాడని ప్రశ్నించారు. విద్య, వైద్యం అందుబాటులో ఉన్నప్పుడే ప్రజల కనీస అవసరాలు తీరుతాయన్నది తమ ముఖ్యమంత్రి ఆలోచనన్నారు. నాడు- నేడుతో విద్యాలయాల అభివృద్ధి, రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల ఏర్పాటు ఇందులో భాగమేనన్నారు. ఐదు వైద్య కళాశాలల్లో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. జిల్లాలోనూ వైద్య కళాశాల రావడం వల్ల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయని తెలిపారు. చంద్రబాబు హయాంలో ఇలాంటివి ఇప్పుడైనా జరిగాయా? అని ప్రశ్నించారు.

25న ముఖ్యమంత్రి రాక

మంత్రి బొత్స సత్యనారాయణ సూచనలతో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ్యులమంతా కలిసి జిల్లా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నామని కోలగట్ల తెలిపారు. ఈనెల 25న ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెంటాడలో గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేపట్టనున్నట్లు చెప్పారు.

నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు

పంచాయతీ ఉప ఎన్నికల్లో పదాలపేట సర్పంచ్ గా ఎన్నికైన సువ్వాడ శ్రీదేవి, కొండకరకాం వార్డు మెంబర్ తుమ్మగంటి మంగలకు ఈ సందర్భంగా కోలగట్ల శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. తమపై నమ్మకంతో ఓటేసి గెలిపించిన ప్రజలకు, విజయంలో కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్పర్సన్ శశి భార్గవి, మండల నాయకులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి ఇంటింటి జనసేన

విశాలాంధ్ర-భోగాపురం : కులమతాలకు అతీతమైన పార్టీ జనసేన పార్టీ అని జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి లోకం మాధవి పేర్కొన్నారు. జనసేన బలోపేతానికి ఇంటింటి జనసేన కార్యక్రమంలో భాగంగా భోగాపురం పంచాయతీ సుందరపేట గ్రామంలో ఇంటింటికి జనసేన కార్యక్రమం నిర్వహించారు. సుందరపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి సమావేశమై ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని.. జనసేన పార్టీ రూపొందించిన మేనిఫెస్టో అందరికి తెలియజేసారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ పేద బడుగు బలహీన మధ్య తరగతి కుటుంబాల అభివృద్దే ధ్యేయంగా జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు. రానున్న 2024ఎన్నికల్లో జనసేనను ఆదరించాలన్నారు. వైసీపి అరాచక పాలనను ప్రజలు దృష్టిలో పెట్టుకుని ఒక్కసారి పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలనిఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పల్ల రాంబాబు, పల్లంట్ల జగదీష్, పిడుగు తోటరావు, జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

డోకిశిలలో నిరుపేదలకు చీరలు, స్టీల్ గ్లాసులు అందజేసిన కృష్ణమూర్తి

విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం : తన జీవితంలోని తన సంపాదనలో ప్రతీ నెలా కొంతభాగం సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలకు, పేదలకు, అనాథు లను ఆదుకునేందుకు పోలీస్ శాఖలో పనిచేస్తున్న కృష్ణమూర్తి గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవలను అంతా అభినందించాలి. స్వార్థం పెరిగి నా అనేభావన తప్ప కృష్ణమూర్తి వంటివారు చాలా చాలా తక్కువమంది మాత్రమే సమాజం గూర్చి ఆలోచన చేస్తున్నారన్నది యదార్థం. పోలీస్ శాఖలో వృత్తిపరంగా పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్(1273) గా పనిచేస్తున్న కె. కృష్ణమూర్తి వృద్ధమిత్రగా, సేవాకర్తగా ఉండి ప్రతీనెల తనజీతంలో కొంతభాగం సేవా కార్యక్రమాలు నిర్వహణకు ఖర్చు చేస్తున్నారు. ఆదివారం పార్వతీపురం మండలం డోకిశిల గ్రామంలో గ్రామ సర్పంచ్ సంపింగి జగదీష్ సమక్షంలో 30మంది పేద గిరిజనులు వితంతువులకు దివ్యంగులకు చీరలు, స్టీలు గ్లాసులను అందచేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మి రమేష్, కిమ్మి చిరంజీవి, సర్వేపల్లి అప్పారావు, బేర వెంకట రమణ పాల్గొన్నారు. ప్రతీనెలలో మారుమూల ప్రాంతాల్లో కృష్ణమూర్తి చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయం.

మండలంలో పుంజుకున్న తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర-వంగర : మండలంలో తెలుగు దేశం పార్టీ పుంజుకొందని చెప్పక తప్పదు. గతంలో వైసీపీ సానుభూతి పరుడు స్వర్గీయ వాన నారాయణ రావు, గత ఎన్నికల్లో లక్ష్మింపేట సర్పంచిగా గెలుపొందారు .ఆయన సర్పంచిగా ఉంటూ మరణించటం తో, అక్కడ సర్పంచ్ ఎన్నిక అనివార్యమైంది. శనివారం జరిగిన బై ఎలక్షన్ లో ఇక్కడ వైసీపీ మద్దతు దారు వానసరయమ్మ ఓటమి పాలైన విషయం విధితమే. ఈమె పై తెలుగు దేశం పార్టీ సాను భూత్పరురాలైన అవు సుజాత సర్పంచ్ గా గెలుపొందిన విషయం విదితమే. గతంలో వైసీపీ పార్టీ కిఉన్న ఈ సర్పంచ్ స్థానాన్ని దేశం పార్టీ సానుభూతి పరురాలు విజయం సాధించిన విషయం తెలిసిందే. శనివారం లక్ష్మింపేట వైసీపీ సర్పంచు గెలుపునకు స్థానిక ఎంపీటీసీ స్థానం పరిధిలో ఉన్నటువంటి లక్ష్మింపేట గ్రామ సర్పంచ్ గెలుపు కోసం ఎంపీపీ సురేష్ ముఖర్జీ అహర్నిశలు ఎంతో శ్రమించి సర్వశక్తుల ఒడ్డి నప్పటకీ స్థానాన్ని దక్కించుకోలేకపోయారు. దీంతో అక్కడ ఆయన ఇంట్లో ఉన్న పదవి చేజారి పోవటంతో వైసీపీకి కొంతనష్టం వాటిల్లిందని చెప్పక తప్పదు. అంతే కాక ఓని అగ్రహారం గ్రామ సర్పంచ్ గతంలో కుడా వైసీపీ సానుభూతిపరులే ఎన్నికవ్వగా, శనివారం జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వైసీపీ సానుభూతి పరురాలు కంబోతుల రుక్మిణి విజయం సాధించిన విషయం విదితమే. ఓని అగ్రహారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం బూతిపరురాలు మజ్జి గౌరీశ్వరి రాజకీయ అనుభవ రాహిత్యం, ఓటర్లను మననం చేసుకోవటం లోవిఫలం కావటం, మండలంలో ఓని అగ్రహారం ఇల్లకాల ఉన్నట సీనియర్ పలు.పదవులు పొందిన నాయకుడు పూర్తిగా పట్టించుకోకపోవటం ఆపార్టీ నాయకులు ఈ ఎన్నికనపై కారణ మెంటన్నది పక్కన పెడితే పూర్తిగా పట్టించుకోకపోవటం తదితర కారణాలు వల్ల దేశం పార్టీ తరుపున పోటీ చేసిన వ్యక్తి ఘోరంగా ఓటమి పాలైన సంగతి తెలిసిందే.అదే మండల దేశం నాయకులు మనస్ఫూర్తిగా పనిచేసుంటే ఈ స్థానం కుడా టీడీపీఖాతాలో జమయ్యేదని రాజకీయవిశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు..

కొట్టాంలో రైతుని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం కొట్టాం గ్రామంలో ఇసుక కోసం నదిలోకి వెళ్లిన ఎడ్ల బండి గోతిలోకి దిగబడిపోవడంతో రెండు ఎడ్లు మృతి చెందాయనే విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ బాధితుడు అయిన రైతుకూలీ అచ్చిబాబును స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు మూర్తి మాట్లాడుతూ కొట్టాం గ్రామానికి ఆనుకుని ఉన్న గోస్తనీ నదిలోకి ఇసుక తవ్వకాల కోసం బుధవారం సాయంత్రం బొడబళ్ల అచ్చిబాబు ఎడ్లబండితో వెళ్లాడని, నదిలోకి కొంత దూరం వెళ్లగానే ఇది వరకే ఇసుక తవ్వకాలవల్ల ఏర్పడిన పెద్ద గోతిలోకి బండి దిగబడిందన్నారు. దీంతో అచ్చిబాబు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి బాధితుడిని, ఎడ్లను బయటకు తీసికువచ్చారని, అప్పటికే ఎడ్లు మరణించాయని తెలిపారు. కాగా రెండు లక్షల విలువైన ఎడ్లు మృతి చెందడంతో జీవనాధారం కోల్పోయానని రైతుకూలీ అచ్చిబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం అచ్చిబాబుకి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మీకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా టీడీపీ ఆదుకుని అండగా ఉంటామని గొంప క్రిష్ణ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప వెంట రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), గుమ్మడి భారతి (నియోజకవర్గం మహిళా అధక్ష్యురాలు), జుత్తాడ రామసత్యం (మండల పార్టీ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట మాజీ వార్డ్ మెంబర్), ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్) తదితర్లు పాల్గొన్నారు.

బేబీ నాయనా పరామర్శ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కొరటాం మధుర గ్రామం కె. సీతారాంపురం తెలుగు దేశం పార్టీ నాయకులు సాకేటి సూర్యనారాయణ భార్య ఇటీవల గుండె క్యాన్సర్ తో అకాల మరణం చెందారు.. విషయం తెలుసుకున్న బొబ్బిలి టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ బేబీనయన ఆ కుటుంబం ను ఆదివారం పరామర్శించారు.. ఆమె చిత్ర పటం వద్ద తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ నాయడు, నాయకులు గుళివిందల శ్రీను మాస్టర్, జగ్గారావు మాస్టర్, అప్పలనాయుడు, కొరటాం గ్రామ నాయకులు దాలయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతను లీడ్ ఇండియా లో భాగస్వాములను చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో లక్ష మంది యువతను లీడ్ ఇండియా లో భాగస్వా ములను చేయాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.బి. సుదర్శన ఆచార్య అన్నారు. ఇక్కడి కనపాక యూత్ హాస్టల్లో గత ఆరు రోజులుగా జరుగుతున్న లీడ్ ఇండియా శిక్షణా తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రొఫెసర్ సుదర్శనా చార్య మాట్లాడుతూ మన దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడమే లీడ్ ఇండియా ముఖ్య ఉద్దేశమని, అందుకోసం యువత ముందుకు రావాలని కోరారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములై క్రమశిక్షణతో తమ జీవితాలను తీర్చిదిద్దుకొని తద్వారా దేశ ఉన్నతకి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త జ్ఞానేశ్ గురుజీ, హేమ సుందర్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, బి సూర్యలక్ష్మి, లోక్సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జి, విశ్రాంత ఎంపీడీవో శ్రీనివాసరావు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల అదుపునకు వైద్య శిబిరాలు నిర్వహించాలి : జనసేన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలో విజృంభిస్తున్న జ్వరాలను అదుపు చేసేందుకు గ్రామాల్లో, వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఆదివారం జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, కర్రి మణి విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలకు గాను జిల్లాలో వైరల్, మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాలు విజృంభిస్తున్నా యన్నారు. వేలాదిమంది ప్రజలు జ్వరాల భారిన పడి జ్వర పీడితులు సంచి వైద్యులు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులెడుతు న్నారన్నారు. దీంతో ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రులు జ్వర పీడితులతో కిటికీటలాడుతున్నా యన్నారు. జ్వరాలు భారినపడి అక్కడక్కడ మృత్యువాతపడిన సందర్భాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కాబట్టి తక్షణమే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై జిల్లాలోని అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. అలాగే దోమలు పెరుగుదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో పారిశుధ్య పనులు జిల్లా వ్యాప్తంగా చేపట్టి దోమల నివారణకు రసాయనాల పిచికారీ, ఫాగింగ్ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో, పీహెచ్సీల్లో, అర్బన్ హెల్త్ సెంటర్లలో, జిల్లా ఆస్పత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది అన్నివేళల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం జ్వరాల కోసం ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే వేల కొలది ఖర్చు అవుతుందన్నారు. అది పేదలకు భారంగా ఉందన్నారు. కాబట్టి ఆయా ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫీజులు నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు. వీలైనంతవరకు ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ వైపు వెళ్లకుండా ప్రభుత్వ వైద్య సేవలు పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఆస్పత్రిలో పడకలు పెంచి, వైద్యనిపుణులను, వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. అలాగే జిల్లా ఆస్పత్రిలో మలేరియా, కు డెంగ్యూ జ్వరాలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్లేట్లెట్స్ ఎక్కించే యంత్రాలను సమకూర్చి జిల్లా ఆస్పత్రిలో సేవలు అందించాలన్నారు . ప్రస్తుతం జిల్లాలో ప్లేట్లెట్స్ ఎక్కించే సదుపాయం లేక రోగులు ఇటు శ్రీకాకుళం అటు విజయనగరం, విశాఖపట్నం పరుగులు తీయాల్సి వస్తోందన్నారు. తక్షణమే దీనిపై ఉన్నతాధికారులు, పాలకులు చర్యలు చేపట్టాలని కోరారు.

ఎంవిజీఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ దిశగా యువతకు అవగాహన



విశాలాంధ్ర-డెంకాడ: ఎంవీజీఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఏపీ సహకారంతో కాలేజీ క్యాంపస్లో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ పట్ల యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం ఎస్పీ ఎం దీపికా పాటిల్, అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, హెచ్.ఓ.డి, జి జి హెచ్ మెడికల్ కళాశాల సైకియాట్రిక్ డాక్టర్ మల్లిక, డాక్టర్ ఎస్వి రమణ (సైకాలజిస్ట్, జి జి హెచ్ మెడికల్ కళాశాల, విజయనగరం) డాక్టర్ హరీష్(మెడికల్ ఆఫీసర్, డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్, విజయనగరం) అతిథులుగా హాజర య్యారు. ముఖ్య అతిథి ఎస్పీ దీపికా పాటిల్ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో తెలిసి, తెలియక అందరూ డ్రగ్స్, మద్యానికి బానిసలవుతున్నారని అన్నారు. ఐపిసి సెక్షన్ 27 ప్రకారం, డ్రగ్స్ సేవించడం నేరమని, దాని వినియోగం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. డ్రగ్స్ వాడుతున్న వారిపై ఫిర్యాదు చేసేందుకు, తగిన సమాచారం, సలహాలు అందించడంతోపాటు డ్రగ్స్ వ్యసనం నుంచి ఉపశమనం పొందేందుకు, పునరావాసం కోసం టోల్ ఫ్రీ నంబర్ 14500 &వాట్సాప్ నంబర్ 9392903402ను ఉపయోగించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. ఆర్.రమేష్, డీన్ విద్యార్థులు, ఎస్.మోహన్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ పిఓ ఎన్.షణ్ముఖరావు, ఎం.వి.జి.ఆర్ ఫ్యాకల్టీ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంటిపేటలో నేడు మహా శక్తి కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అంటిపేట గ్రామంలోని సోమవారం సాయంత్రం టీడీపీ ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయ్ చంద్ర తెలిపారు . తనతోపాటు మాజీ ఎమ్మెల్సీ,టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి డి.జగదీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శ్రీదేవి తదితరులు పాల్గొంటారని తెలిపారు.ఇంచార్జి పరిచయ కార్యక్రమంతో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపిన కొత్త మ్యానిఫెస్టోలోని అంశాలను,మహిళలకు కోసం ఏర్పాటు చేసిన పథకాలను వివరిస్తారని మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, వేణు గోపాలనాయుడులు తెలిపారు.

శ్రామిక మహిళల సమస్యలు ప్రభుత్వాలకు పట్టవా?

శ్రామిక మహిళా రాష్ట్ర నాయకురాలు పి.మణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక కేఎల్ పురం ఎస్.పి.ఆర్ (సిఐటియు) శ్రామిక భవనంలో ఆదివారం వి.లక్ష్మీ అధ్యక్షతన అన్ని సంఘాల శ్రామిక మహిళలతో జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పి.మణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలను హింసకు గురిచేసే విధానాలను అవలంబిస్తున్నారని,నేటికీ మహిళలు పనిచేస్తున్న చోట రక్షణ లేదన్నారు. లైంగిక వేధింపులు నిరోధక కమిటీలను ఎక్కడ వెయ్యడం లేదని. మద్యం,గంజాయి విచ్చలవిడిగా అందుబాటులో ఉండడం వలన ఆ ప్రభావం మహిళలపై ఆర్థిక, సామాజికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం (యుసిసి) యూనిఫార్మ్ సివిల్ కోడ్ అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుంది తప్ప పార్లమెంట్లో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడానికి ఏమాత్రం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు.మహిళ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, మెటర్నటీ లీవ్ లు అమలు చేయాలని.సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వాలు ఇవ్వాలన్నారు.మహిళ ఉద్యోగులు వివిధస్థాయిలో వివక్షతకు గురవుతున్నారని.ఎన్నికలప్పుడే మహిళా ఉద్ధరణ, మహిళా సంక్షేమం అంటూ ప్రభుత్వాల నినాదాలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో మహిళా హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయి అని విమర్శించారు.ఈ సదస్సులో బి. సుధారాణి, ఎస్ అనసూయ,డి రామలక్ష్మి, కృష్ణవేణి,బి.పైడిరాజు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రధాన మంత్రి గా దివంగత రాజీవ్ గాంధీ దేశానికి విశేష సేవలు చేశారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరగడ రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు సుంకరి సతీష్ కుమార్ లు అన్నారు ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరంలోని ఎత్తు బ్రిడ్జి వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి నేరుగా పంచాయతీలకు నిధులు అందించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుంది అన్నారు ప్రధానమంత్రిగా దేశ సౌభాగ్యానికి అభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివన్నారు. బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో దిగజారి పోయిందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురుచూ స్తున్నారని, రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాజీవ్ స్ఫూర్తితో కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, కరీం తదితరులు పాల్గొన్నారు.

చదువు తోనే విజ్ఞానం

విశాలాంధ్ర-తెర్లాం: చదువుతోనే విజ్ఞానం కలుగుతుంది అని స్థానిక గ్రంథాలయ అధికారి సి.హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు.ఆదివారం స్థానిక గ్రంథాలయం లో చదవడం మాకిష్టం అనే కార్యక్రమం లో భాగంగా విద్యార్థిని, విద్యార్థుల చేత తెనాలి రామకృష్ణ కథలు, బాల మిత్ర కథలు చదివించడం , చెప్పడం జరిగింది అని మరియు చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం అయింది అని ఈ కార్యక్రమానికి 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని గ్రంథాలయ అధికారి తెలిపారు...

పదవి ఆమెది...పెత్తనం ఆయనది : లోక్సత్తా సెటైర్

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక ప్రభుత్వాలు అయిన గ్రామ, మండల, మున్సిపాలిటీలలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన మహిళలకి బదులుగా వారి భర్తలు పెత్తనం చెలాయించడం చూస్తుంటే అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, మహిళలకీ ఎంతటి సముచిత స్థానం ఇస్తుతుందో అర్థం అవుతుందని లోక్సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం బొబ్బిలి మున్సిపాలిటీలో ఒక మహిళా వార్డ్ కౌన్సిలర్ భర్త పెట్టిన వేధింపులు భరించలేక ఒక మహిళ వార్డు వాలంటీర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది. ఇది జరిగిన కొద్ది రోజులకే అదే మహిళా వార్డు కౌన్సిలర్ భర్త మున్సిపల్ కార్యాలయంలో ఒక ఉద్యోగితో గొడవ పడి చేయి చేసుకునే వరకు వచ్చిందంటే వీరి పెత్తనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సర్పంచ్ ప్రతినిధి, ఎంపీపీ ప్రతినిధి, కౌన్సిలర్ ప్రతినిధి అని పేర్లు పెట్టుకొని మహిళా ప్రజా ప్రతినిధుల భర్తలు పెత్తనం చలాయించడం ఎంతవరకు సమంజసం, ఇదేనా మీ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రోటెం స్పీకర్ గా బాధ్యతలు నిర్వహించిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు దృష్టికి ఈ విషయం వచ్చినా ఆయన ఈ సమస్యని పరిష్కరిం చకుండా తాత్సారం చెయ్యడం సరికాదు. తక్షణమే సదరు వ్యక్తిపై చర్యలు తీసుకొని రాజ్యాంగ విలువలు కాపాడాలని మా లోక్ సత్తా పార్టీ తరపున డిమాండ్ చేశారు. అలాగే మహిళా ప్రజాప్రతినిధుల భర్తలని కట్టడి చేసి వారు ఏ ప్రభుత్వ కార్యక్రమాలలో కూడా పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల వలన ప్రభుత్వ పరంగా ఏ పని కావాలన్నా నేతల చుట్టూ కాళ్లు అరిగేలా ప్రజలు తిరిగేవారు, ఆ ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేస్తే ఆ సచివాలయ వ్యవస్థలో కూడా అధికార పార్టీ నాయకులు, మహిళా ప్రజా ప్రతినిధుల భర్తలు వేలు పెట్టి సచివాల వ్యవస్థను భ్రష్టు పట్టించి వారి వేలితో వారి కన్నునే పొడుచుకునే పరిస్థితి కల్పించుకుంటున్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకి సరైన గౌరవం ఇవ్వకుండా వారు కూర్చున్న కుర్చీలలో అధికార పార్టీ నాయకులే కూర్చొని ఉద్యోగులను అగౌరవ పరుస్తుంటే ఇంక ప్రజలేం గౌరవం ఇస్తారు. ప్రజలు ఈ విషయాలను గమనిస్తూ ఉన్నారు. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ముందు ముందు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే నేను మా లోక్ సత్తా పార్టీ తరపున ఉన్నతాధికారులకి, అవసరం అయితే న్యాయస్థానాలకి లేఖల ద్వారా ఫిర్యాదు చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ దానరి సురేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించడంలో అంగన్వాడి కేంద్రాలు ప్రధాన భూమిక...

ఐసిడిఎస్ పిఓ రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-తెర్లాం: నాణ్యమైన విద్యను అందించడం లోనూ, పౌష్టికాహారాన్ని అందించడంలో ప్రధాన భూమిక అంగనవాడి కేంద్రాలే నని బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని రాజ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రభ రిపోర్టర్ ఆమెను కలిసిన సందర్భవలో ఆమె మాట్లాడుతూ సేవ చేసే భాగ్యం అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలకు దక్కిందని ఆమె తెలిపారు. ఎందుకంటే తల్లి కడుపులో బిడ్డ పడిన దగ్గర నుండి గర్భిణీలకు చక్కనైన సంపూర్ణమైన ఆహారాన్ని అందించడంలో ప్రధాన పాత్ర, అంగన్వాడి కార్యకర్తలు దేనిని, అలాగే బిడ్డ జన్మనిచ్చిన దగ్గర నుండి బాలింతలకు ఆహారం అందించడంలో పూర్తి బాధ్యత, శ్రద్ధ తీసుకోవడంలోనూ అంగన్వాడీ కార్యకర్తల దేనని, అలాగే మూడు సంవత్సరాల నుండి బిడ్డ అంగన్వాడీ కేంద్రానికి వచ్చినప్పుడు మొట్టమొదట గురువుగా పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారికి పదునైన మాటలు, పాటలు, ఆటలు నేర్పిస్తూ బిడ్డ ఎలా ఉండాలని ఎలా ఎలా చదవాలని నాణ్యమని విద్యకు పునాది వేసినది మొట్టమొదట అంగన్వాడీ కేంద్రాలేనని ఆమె తెలిపారు. ఇలాంటి సేవ మరి ఎవరికి దక్కదని ఆమె తెలిపారు. ఈ సెక్టార్ పరిధిలో మూడు మండలాలు బాడంగి, రామభద్రపురం, తెర్లాం మండలాలు లో 223 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 749 మంది గర్భిణీలు,740 మంది బాలింతలు, ఆరు నెలల నుండి మూడు సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలు3188 మంది ఉన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చిన పిల్లలు1689 మంది. అయితే6 నెలల నుండి మూడు సంవత్సరాలు లోపు పిల్లలకు అంగన్వాడి కేంద్రం అందించింది. బాలామృతం ప్యాకెట్లు, 25 గుడ్లు, నెలకు రెండు విడుదలగా రెండున్నర లీటర్లు పాలు, అలాగే గర్భిణీలకు బాలింతలకు మూడు కేజీల పోర్ట్ ఫ్రైడ్ రైస్, కందిపప్పు కేజీ, 1/2 కేజీ ఆయిలు, తదితర వస్తువులు అందజేస్తున్నారన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే జోగారావు ఆదివారం మూడు మండలాల్లో జరిగిన పలుశుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా అక్షింతలు వేసి ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రిజర్వాయర్లో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలం లోతుగెడ్డ గ్రామానికి చెందిన ఎదిగారపు నాగరాజు(22) ప్రమాదవశాత్తు రిజర్వాయర్ లోపడి ఆదివారం మృతి చెందాడు, కుటుంబసభ్యులు చెప్పిన వివరాలు ప్రకారం మృతుడు నాగరాజు బహిర్భూమికి ఉదయంవెళ్లగా ప్రమాదవశాత్తు రిజర్వాయర్ లోపడి మృత్యువాత పడ్డాడు.మృతునికి ఇంకా వివాహం కాలేదు.నాగరాజుమృతితో తల్లి రామలక్ష్మి, కుటుంబ సభ్యులు రోధన వర్ణానీతీతం.గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యులు ఆంధ్ర పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్ ఐ సిద్ధార్థ్ కుమార్ చేసారు.శవపంచనామా నిమిత్తం గజపతినగరం కమ్యూనిటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన ప్రముఖులు

విశాలాంధ్ర-మెంటాడ: దత్తిరాజేరు మండలం మరడాం గ్రామానికి సమీపంలో ఆదివారం జాతీయ రహదారి ప్రక్కన ఈనెల 25న గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో సభా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మి , జిల్లా యస్పీ దీపికా పాటిల్ కార్యక్రమంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రధాన్, ఉప ముఖ్యమంత్రి,గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,ఎమ్మెల్యేలు బొత్స అప్పల నరసయ్య, సంపంగి శని వెంకటప్ప నాయుడు, ప్రభుత్వ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

25న గిరిజన యూనివర్సిటీకి సీఎం భూమి పూజ..

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 25వ తేదీన గిరిజన విశ్వవిద్యాలయం భవనాలకు భూమి పూజ చేసేందుకు రానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి.వెంకట చిన్నప్పలనాయుడు ఆదివారం యూనివర్సిటీ శంకుస్థాపన స్థలం, అలాగే మరడాం జాతీయ రహదారి పక్కన సభా స్థలాన్ని పరిశీలించారు. ముందుగా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికా పాటిల్, ఆర్డీవో శేష శైలజతో కలిసి పరిశీలించారు. అనంతరం యూనివర్సిటీ స్థలం పరిధిలో శంకుస్థాపన, అలాగే సభాస్థల వేదిక వద్ద హెలిప్యాడ్ ల్యాండింగ్ కు, వాహనాలు పార్కింగ్ కు ఏర్పాట్లు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్, సిఐలు అప్పలనాయుడు, విజయనాథ్, ఆర్ అండ్ బి డిఈ శ్రీనివాసరావు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-జామి : మండలంలోని గొడికొమ్ము గ్రామ శివారులో ఉన్న మామిడి తోటలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో జామి పోలీసులు ఆదివారం సాయంత్రం దాడి చేశారు. జామి ఎస్సై బి. వీరబాబు ఏఎస్ఐ రాజాన నర్సింగరావు ల ఆధ్వర్యంలో సిబ్బంది పక్కా ప్రణాళిక ప్రకారం దాడి నిర్వహించగా పేకాట శిబిరం నిర్వహిస్తున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.51, 590లను స్వాధీనం చేసుకున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులాహ్వానం

విశాలాంధ్ర-భోగాపురం : సెప్టెంబర్ 5న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2023 కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి రమణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న హెచ్ఎం , స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీలు తత్సమాన క్యాడర్ ఉపాధ్యా యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఉపాధ్యాయుల కనీసం పదేళ్ల సర్వీస్ పూర్తిచేసి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగి ఉన్నవారు ఆగస్టు 22 లోగా దరఖాస్తులను మండల విద్యాశాఖ కార్యాలయంనకు పంపించాలని కోరారు.